

తీన్మార్ మల్లన్నకే దివ్యాంగ పట్టభద్రుల మద్దతు

మెయిన్‌లో...

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

గురువారం | 23 మే, 2024 | పేజీలు : 4

# సిఎంఆర్ లక్ష్యాన్ని వెంటనే పూర్తి చేయాలి



## జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన

**ప్రజాపక్షం/నల్లగొండ :** జిల్లాలో రైస్ మిల్లర్లు కస్టమ్ మిల్లింగ్ రైస్ (సిఎంఆర్) లక్ష్యాన్ని వెంటనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన ఆదేశించారు. బుధవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఉదయాదిత్య భవన్‌లో రైస్ మిల్లర్లతో 2023 24 వానాకాలం, యాసంగి కష్టం మిల్లింగ్ రైస్‌పై సమీక్షించారు. 2023 24 వానా కాలానికి సంబంధించిన సిఎంఆర్‌ను త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. కాగా జిల్లాలో వానకాలంలో మిల్లర్లకు ప్రభుత్వం 3,22,754 మెట్రిక్ టన్నుల ధాన్యం ఇవ్వగా, 216816 మెట్రిక్ టన్నుల సి ఎం ఆర్ బియ్యాన్ని మిల్లర్లు ప్రభుత్వానికి సిఎంఆర్ రూపంలో ఇవ్వాల్సి ఉంది .ఇందుకుగాను మిల్లర్లు లక్ష4 వేల451 మె. టన్నుల బియ్యం ఇచ్చారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తక్కిన 1,16,365 మెట్రిక్ టన్నుల సిఎంఆర్‌ను సైతం వెంటనే చెల్లించాలని, ఇందుకుగాను సిఎంఆర్ చెల్లించే విధానాన్ని వేగవంతం చేయాలని అన్నారు .కొందరు మిల్లర్లు 40 శాతం కన్నా తక్కువగా ఉన్నారని అలాంటివారు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి త్వరితగతన చెల్లించేలా చర్యలు తీసుకోవాలన్నారు.15 రోజుల్లో పురోగతి కనిపించాలని అన్నారు. సీఎంఆర్ విషయంలో మిల్లర్లు సీరియస్ గా ఉండాలని అన్నారు. 2023 24 యాసంగికి సంబంధించి ఇప్పటివరకు మిల్లర్లు 29812 మెట్రిక్ టన్నులు మాత్రమే ఇచ్చారని, తక్కినది సైతం ఇవ్వాలని జిల్లా కలెక్టర్ మిల్లర్లను ఆదేశించారు. యాసంగి సిఎంఆర్ ను వేగవంతం చేయాలని ఆమె చెప్పారు. సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, ఎఫ్ సి ఐ జిల్లా మేనేజర్ సుశీల్ కుమార్ సింగ్ ,ఎఫ్ సి ఐ మేనేజర్ శ్రీనివాస్, జిల్లా పౌరసరఫరాల మేనేజర్ నాగేశ్వరరావు, జిల్లా పౌర సరఫరాల ఆధికారి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# నెంబర్‌ప్లేట్లు లేకుండా వాహనాలు నడిపితే చర్యలే

### స్పెషల్ డ్రైవ్‌లో 25 వాహనాలపై కేసులు నమోదు

### జిల్లా ఎస్పి చందనాదీప్తి



**ప్రజాపక్షం /నల్లగొండ టౌన్ :** వాహనాలకు నంబర్ ప్లేట్లు లేకుండా నడిపితే కఠిన చర్యలు తప్పవని జిల్లాలో ప్రతి రోజూ స్పెషల్ డ్రైవ్ లు నిర్వహిస్తూ ట్రాపిక్ నిబంధనల విరుద్ధంగా వాహనాలు నడిపే వారిపై చర్యలు తీసుకోబడతాయని జిల్లా ఎస్పి చందనా దీప్తి తెలిపారు. పట్టణ కేంద్రంలో బుధవారం నిర్వహించిన స్పెషల్ డ్రైవ్ లో నంబర్ ప్లేట్లు లేకుండా ఉన్న 25 వాహనాల పైన కేసులు నమోదు చేశారు. జిల్లాలో చాలా మంది వాహనదారులు తమ వాహనాలకు నంబర్ ప్లేట్స్ లేకుండా వాహనాలపై ప్రయాణిస్తున్నారని అది చట్టరీత్యా నేరమని ఇకనైనా తమ వాహనాలకు నంబర్ ప్లేట్స్ ప్రభుత్వం నిర్దేశించిన విదంగా ఉండాలని లేని యెడల వారిపై చట్టరీత్యా చర్యలు ఉంటాయని అన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా తిరిగేవారిపై కఠినంగా వ్యవహరిస్తూ కేసులు నమోదు చేయబడుతాయి హెచ్చరించారు.

# ఎన్నికల్లో పిఒ, ఎపిఒల బాధ్యత కీలకం

## జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్ వెంకట్రావ్



**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** శాసన సమండలి గ్రాడ్యూయేట్ ఉప ఎన్నికల్లో పిఓ, ఎపిఓల బాధ్యతలు ఎంతో కీలకమైందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్ వెంకట్రావ్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ 2024 ఉప ఎన్నికలకు పిఓ, ఎపిఓలకు శిక్షణ తరగతుల్లో అదనపు కలెక్టర్ సిహెచ్ ప్రియాంకతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో గ్రాడ్యూయేట్ శాసన మండలి ఉప ఎన్నిక ఈనెల 27న ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు జరగనున్నట్లు తెలిపారు. జిల్లాలో 51,497 మంది గ్రాడ్యుయేట్లు ఉండగా వారికి 71 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. పోలింగ్ కోసం రిజర్వ్‌తో కలిపి 85 మంది పిఓలు, 170 మంది ఓపిఓలుగా సిబ్బందిని నియమించామన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్ క్యాస్టింగ్ చేస్తామని తెలిపారు. ఎన్నికలు బ్యాలెట్ పేపర్ ద్వారా జరుగుతాయని చెప్పారు. ఎన్నికల్లో 52 మంది అభ్యర్థులు పోటీ చేస్తునందున జంభో బ్యాలెట్ బాక్స్ ఏర్పాటు చేశామని, బ్యాలెట్ పేపర్ పెద్దగా ఉన్నందున ఓటు వేసిన తర్వాత జాగ్రత్తగా మడిచి బ్యాలెట్ బాక్స్‌లో వేయాలని, అధ్న కేంద్రాల్లో ముందుగానే మౌళిక వసతులు, తాగునీరు, విద్యుత్ ఏర్పాటు చేయాలన్నారు. పోలింగ్ రోజున ప్రిసైడింగ్ అధికారి, సిబ్బంది విధులు పూరించాల్సిన పత్రాలపై అవగాహన కల్పించుట, పోలింగ్ కేంద్రాల్లో ముఖ్యులు సందర్శించినప్పుడు పిఓ డైరిలో తప్పక రాయాలని సూచించారు. ఓటింగ్ కంపార్ట్మెంట్‌ని బయటకు కనపడకుండా పోలింగ్ గదిలో వెలుతూ ఉన్న చోట ఏర్పాటు చేయాలని, గ్రాడ్యూయేట్ ఓటర్లు కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేసిన ఏదైనా ఒక గుర్తింపు కార్డు చూపించి ఎన్నికల పోలింగ్ అధికారులు ఇచ్చిన పెన్నుతో మాత్రమే బ్యాలెట్ పేపర్‌పై అభ్యర్థికి పేరుకు ఎదురుగా ఏర్పాటు చేసిన జోన్‌లో ప్రిపరెన్స్ ప్రకారం సిరియల్‌గా నెంబర్లుగా ఓటు వినియోగించుకోవాలన్నారు. రోమన్ సంఖ్య, అక్షరాలు, టిక్కులు, సంతకాలు రాస్తే ఓటు చెల్లదని తెలిపారు. ఓటు వేసిన తర్వాత ఓటర్‌కి ఎడమ చేతి మధ్య వేలుకు ఇండేలీబుల్ ఇంక్‌తో పోలింగ్ సిబ్బంది గుర్తు పెట్టాలని సూచించారు. అంధుల ఓటర్లు ఎవరైనా ఉంటే వారి వెంట వచ్చిన సహాయకులతో ఓటు వేయించాలని చెప్పారు. కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఓటర్ ఫేసిలిటేషన్ సెంటర్ ద్వారా పోలింగ్ సిబ్బంది పోస్టల్ బ్యాలెట్‌తో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. అనంతరం పోలింగ్ కేంద్రాలలో మౌలిక వసతులు కల్పన, పోలింగ్ నిర్వహాణ తీరు, పూరించవాల్సిన పత్రాలు తదితర అంశాలపై స్టేట్ మాస్టర్ ట్రైనర్ రమేష్‌తో అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో ఎంసిసి నోడల్ అధికారి డిఎఫ్‌ఓ సతీష్ కుమార్, మాన్పవర్ మేనేజ్మెంట్ నోడల్ అధికారి జెడ్‌పి సిఇఓ అప్పారావు, రిపోర్టింగ్ నోడల్ అధికారి డిఆర్‌డిఓ మధు సూదన్ రాజ్, జిల్లా రవాణ అధికారి సురేష్, జిల్లా అబ్కారి శాఖ అధికారి లక్ష్మ ణ్ నాయక్, ఆర్‌డిఓ వేణుమాధవ్, ఎలక్షన్ సూపరింటెండెంట్ శ్రీనివాసరాజు, తహసీల్దార్‌లు, ఎంపిడిఓలు, పిఓ, ఎపిఓలు, మాస్టర్ ట్రైనర్స్ రమేష్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ ప్రాంతాల్లో ఉపాధిహామీ

### ధనుంజయనాయుడు విజ్ఞప్తి




మెయిన్‌లో...

# అన్నిరకాల వరిధాన్యానికి బోనస్ ఇవ్వాలి

ప్రజాపక్షం/గుండాల : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలో భాగంగా రైతులు పండించిన ప్రతి వడ్ల రకానికి బోనస్ ఇవ్వాలని జిల్లా కో ఆప్షన్ ఎండి. ఖలీల్ బుధవారం ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఓట్ల కోసం రైతులను మభ్యపెట్టి రైతులు పండించే ప్రతి ఒక్క వడ్ల రకానికి బోనస్ ఇస్తామని చెప్పి ఎన్నికల్లో గెలిచి తీర బోనస్ గురించి అడిగితే కేవలం సన్న రకాల వడ్ల పండించిన వారికే బోనస్ ఇస్తామని రైతులను మరోసారి కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని ఆయన విమర్శించారు. ఆరు గ్యారంటీల పేరుతో రాష్ట్రంలో ఓట్లు దండుకున్న కాంగ్రెస్ ఆరు గ్యారంటీలలో ఏ ఒక్కటి కూడా సక్రమంగా నెరవేర్చలేదని ఆయన అన్నారు. రాష్ట్రంలో ఇప్పటికి కరెంటు కోతలు, నీటి కొరత ఏర్పడిందని మునుముందు ఇంకా ఎన్ని రకాల ఇబ్బందులు రాష్ట్ర ప్రజలు ఎదుర్కొవాల్సి వస్తుందో అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలో భాగంగా హామీలో భాగంగా ప్రతి ఒక్క వడ్ల రకాలకు బోనస్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఖమ్మం, వరంగల్, నల్గొండ పట్టభద్రుల ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి రాకేష్‌రెడ్డిని పట్టభద్రులు అత్యధిక మెజార్టీతో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు.

## రాకేష్‌రెడ్డిని గెలిపించండి

ప్రజాపక్షం/డిండి : ఈనెల 27న జరిగే నల్గొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని బిఆర్ఎస్ యూత్ మండల ప్రధాన కార్యదర్శి బొడ్డుపల్లి జయంత్ పట్టభద్రులను కోరారు. బుధవారం ఆయన మాట్లాడుతూ నిరుద్యోగుల సమస్యలు మండలిలో ప్రశ్నించే వ్యక్తి, విద్యావంతుడు రాకేష్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు.

## నకిలీ పత్తి విత్తనాలు అమ్మితే చర్యలు



ప్రజాపక్షం/డిండి : రైతులు పత్తి విత్తనాలను లైసెన్స్ లేని దళారుల వద్ద కొని మోసపోవద్దని నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు ఉంటాయని మండల వ్యవసాయ అధికారి నాగేశ్వర రావు తెలిపారు. బుధవారం మండలంలోని చెరుకుపల్లిలో విత్తన విక్రయ డీలర్లకు వ్యవసాయ శాఖ నిబంధనలు సూచించారు. పత్తి విత్తనాలు ఎంఆర్పి రేటు రూ. 864 కంటే ఎక్కువ రేటుకు అమ్మరాదని, విత్తనాలు తీసుకున్న రైతులు తప్పనిసరిగా రశీదు తీసుకోవాలని సూచించారు. నాసిరకం విత్తనాలు తక్కువ ధరకు అమ్మే దళారులను నమ్మి మోసపోవద్దని నకిలీ విత్తనాలను అమ్మే వారి సమాచారాన్ని వ్యవసాయ అధికారులకు ఇవ్వాలని సూచించారు.

## కుట్టు కేంద్రాల పరిశీలన



ప్రజాపక్షం/చిట్యాల : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసించే విద్యార్థుల ఏకరూప దుస్తుల తయారీ చేస్తున్న కుట్టు కేంద్రాలను చిట్యాల పట్టణంలో బుధవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పూర్ణచందర్ సందర్శించారు. పట్టణంలోని ముత్యాలమ్మ గూడెంలో సమభావన సంఘాల వారు ఏర్పాటు చేసిన కుట్టు కేంద్రాలలో పని చేస్తున్న మహిళలకు పలు సూచనలు చేశారు. ఈ నెల 29 లోపు ఏకరూప దుస్తుల తయారీని పూర్తి చేసి అందించాలని ఆదేశించారు. ఆయన వెంట పిడి డిఆర్‌డిఏ నాగిరెడ్డి, మెప్మా పిడి కరుణాకర్, మెప్మా టిఎంసి సరిత తదితరులున్నారు.

## ఆటో డ్రైవర్లు నిబంధనలు కచ్చితంగా పాటించాలి



ప్రజాపక్షం / మిర్యాలగూడ : ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించాలని మిర్యాలగూడ ట్రాఫిక్ ఎస్ఐ మోహన్‌బాబుయాదవ్ తెలిపారు. బుధవారం స్థానిక ఎన్ఎస్‌పీ క్యాంప్ గ్రౌండ్‌లో ఆటో డ్రైవర్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. డ్రైవర్లు యూనిఫాం తప్పనిసరిగా ధరించాలని, వాహనం పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్ అన్ని వెంట ఉంచుకోవాలని సూచించారు. ఓవర్ లోడ్ ఉంటే తగు చర్యలు తప్పవన్నారు. పట్టణ ప్రధాన రోడ్లపై ఎక్కడ పడితే అక్కడ ఆపవద్దన్నారు. అసాంఘిక శక్తులు, అపరిచితులకు ఆటోలో తీసు కోవద్దని సలహా ఇచ్చారు. ఆటో నిలిపేందుకు సూచించిన ప్రదేశాల్లోనే నిలపాలన్నారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ మన్ సింగ్, కోడిరెక్క కిరణ్‌కుమార్, సుమన్‌నాయక్ తదితరులు ఉన్నారు.

## చెరువును ఆక్రమిస్తే చర్యలు తప్పవు



ప్రజాపక్షం / మిర్యాలగూడ : చెరువును ఆక్రమిస్తే ఎంతటివారిపైనైనా చర్యలు తప్పవని ఆర్డీవో శ్రీనివాస్‌రావు హెచ్చరించారు. మిర్యాలగూడ మండలం రుద్రారం గ్రామంలోని రుద్రప్ప చెరువును ఆయన బుధవారం పరిశీలించారు. 320 ఎకరాల్లో ఉన్న ఈ చెరువు వంద ఎకరాల వరకు ఆక్రమణకు గురైందని ప్రాథమిక అంచనా. కొంతమంది చెరువు శిఖం భూమిని చదును చేసి పంట పొలాలుగా మారుస్తున్నారు. అధికారులు నాలుగు సర్వే బృందాలుగా ఏర్పడి సర్వే చేస్తున్నారు. ఇప్పటివరకు 40 ఎకరాలు ఆక్రమణకు గురైందని తేలిందని ఆర్డీవో తెలిపారు. రెవెన్యూ అధికారులు సర్వే చేస్తుండగా నీటిపారుదల శాఖ అధికారులు రాకపోవడం విశేషం. నీటిపారుదల శాఖ అధికారులకు ఆర్డీవో ఫోన్ చేసి చెరువుకు హద్దురాళ్లు పెట్టాలని ఆదేశించారు. ఆయన వెంట తహసీల్దార్ హరిబాబు, ఆర్ఐ రామకృష్ణ, సర్వేయర్లు నాగార్జున, ఎండి.ఖదీర్, సత్యనారాయణలు ఉన్నారు.

## సర్టిఫికెట్ల కోసం ముందస్తుగా దరఖాస్తు చేసుకోవాలి

ప్రజాపక్షం / మిర్యాలగూడ : ప్రజలు, విద్యార్థులు, యువత వారికి కావాల్సిన సర్టిఫికెట్ల కోసం ఒకేసారి కాకుండా ముందుగానే దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ హరిబాబు తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ మండలం, పట్టణంలో కళాశాలలు, పాఠశాలలు త్వరలో ప్రారంభమవుతాయని, అందరు ఒకేసారి దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని, దాంతో పని ఒత్తిడి వల్ల ఆలస్యమయ్యే అవకాశం ఉందన్నారు. ఉన్నత చదువులు, ఉద్యోగాలు, ప్రభుత్వ పథకాల కోసం సర్టిఫికెట్లు అవసరముంటాయని వారు ముందుగా దరఖాస్తు చేసుకోవాలని, సకాలంలో ఇచ్చే అవకాశం ఉంటుందన్నారు.

## విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ముట్టడించిన గ్రామస్థులు



ప్రజాపక్షం/గుండాల : యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలో బుధవారం విద్యుత్ వైర్లను రిపేర్ చేస్తుండగా మండల కేంద్రానికి చెందిన అన్నపర్తి ప్రవీణ్ విద్యుత్ షాక్ తగలడంతో తీవ్ర గాయాలకు గురయ్యాడు. విషయం తెలుసుకున్న ప్రవీణ్‌కుటుంబ సభ్యులు విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్లనే ప్రవీణ్‌కు విద్యుత్ షాక్ తగిలిందని గ్రామస్తులు విద్యుత్ సబ్ స్టేషన్‌ను ముట్టడించి విద్యుత్ ఆపరేటర్ శ్రీనివాస్‌రెడ్డిని రూంలో వేసి సబ్ స్టేషన్ ముందు ధర్నా నిర్వహించారు. విషయం తెలుసుకున్న మోత్కూర్ ఏడి బాలునాయక్ ప్రమాదానికి గురైన ప్రవీణ్‌ను పరామర్శించి మెరుగైన వైద్య చికిత్స అందించాలని కోరుతూ నిర్లక్ష్యానికి కారణమైన వారిపైశాఖ పరమైన చర్యలు తీసుకుంటామని తెలిపి బాధితునికి అన్ని విధాలుగా సహాయం అందిస్తామని తెలపడంతో ధర్నా విరమించారు.

## మెరిట్ స్కాలర్‌షిప్‌కు ఎంపికైన మోడల్ స్కూల్ విద్యార్థులు

ప్రజాపక్షం/ శాలిగౌరారం : 2023/2024 విద్యా సంవత్సరానికి సంబంధించి 8వ తరగతి విద్యార్థులకు డిసెంబర్ 10వ తేదీన నిర్వహించిన నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్‌కు నల్లగొండ జిల్లా, శాలిగౌరారం మండలంలోని వల్లాల మోడల్ స్కూల్ విద్యార్థులు దండెంపల్లి నికేష్, పాక శ్రీవిద్య అర్హత సాధించారని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రాగిణి తెలిపారు.ఈ స్కాలర్‌షిప్‌కు ఎంపికైన విద్యార్థులకు సంవత్సరానికి 12 వేల రూపాయల చొప్పున నాలుగు సంవత్సరాల పాటు అందజేస్తారు. ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ రాగిణి, వైస్ ప్రిన్సిపాల్ చిరంజీవి తో పాటు ఉపాధ్యాయులు శీలం భద్రయ్య, గోగుల శ్రీనివాస్, వేణు, అనిత, సహన,మాయ, సహన,జ్యోతి,జే బున్నిసా బేగం, యూనస్,తండ ఆంజనేయులు, బొడ్డు మల్లేష్ తదితరులు అభినందనలు తెలిపారు.

## కార్యకర్త కుటుంబానికి బీమా చెక్కు అందచేత



ప్రజాపక్షం / మిర్యాలగూడ : పట్టణంలోని తాళ్లగడ్డకు చెందిన బీఆర్ఎస్ కార్యకర్త గద్ద వెంకన్న రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా అతనికి బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం ఉండడంతో పార్టీ నుంచి మంజూరైన రూ.2లక్షల బీమా చెక్కును బుధవారం పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ యువ నాయకుడు నల్లమోతు సిద్దార్థ మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డితో కలిసి మృతుని కుటుంబానికి అందచేశారు. కార్యక్రమంలో నాయకులు అన్నభీమోజు నాగార్జునచారి, యడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి, పునాటి లక్ష్మీ నారాయణ, రఘుమారెడ్డి, ఎండి.షోయబ్, నాగుల్‌మీరా, చోటు, చందుయాదవ్, సైదులు, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

**కార్యకర్తకు పరామర్శ**

ద్విచక్ర వాహనం ప్రమాదంలో గాయపడి పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బీఆర్ఎస్ కార్యకర్త పల్నాటి జానకిరెడ్డిని బుధవారం బీఆర్ఎస్ యువ నాయకుడు నల్లమోతు సిద్దార్థ పరామర్శించారు. అనంతరం మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. ఆయన వెంట మన్నెం శ్రీనివాస్‌రెడ్డి, పశ్యా శ్రీనివాస్‌రెడ్డి, బొడ్డు నందకిశోర్, రెడబోతు సంతోష్‌రెడ్డి, జన్నపాల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలి



ప్రజాపక్షం /నల్లగొండ టౌన్ : నల్లగొండ, వరంగల్, ఖమ్మం ఎంఎల్ సి ఉప ఎన్నికల లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు నల్లగొండ జిల్లా తెలంగాణ జన సమితి పార్టీ సంపూర్ణంగా మద్దతు తెలియజేస్తుందని జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు పన్నాల గోపాల్ రెడ్డి, గుండె బోయిన నాగేశ్వరరావు యాదవ్ తెలిపారు.జిల్లాలోని తెలంగాణ జన సమితి కార్యకర్తలందరూ కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపుకు కృషి చేయాలని కోరారు.

## ఎంఎల్‌సిగా దుర్గాప్రసాద్‌ను గెలిపించాలి



ప్రజాపక్షం / మాడుగుల పల్లి : మండల కేంద్రంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో డిఎస్‌పి మండల అధ్యక్షులు జిల్లా నగేష్ మహారాజు మాట్లాడుతూ ఈ నెల 27న జరగబోయే నల్లగొండ, వరంగల్, ఖమ్మం పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికల్లో డిఎస్‌పి పార్టీ నుండి పోటీ చేస్తున్న అభ్యర్థి బరిగెల దుర్గాప్రసాద్ 11వ నెంబర్ పై మొట్ట మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు.

# విజ్ఞానవంతులను గెలిపిస్తేనే శ్రేయస్కరం

### యువతను మోసం చేసిన బిజెపి, కాంగ్రెస్ పార్టీలు

**ప్రజాపక్షం/సూర్యాపేట:** బిజెపి, కాంగ్రెస్ పార్టీలు యువతను మోసం చేశాయని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి, మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో బిఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి రాకేష్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ గ్రంథాలయంలో ప్రచా రం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యతో పాటు విజ్ఞానవంతుల్ని గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మోసగించే గొంతుకని, బిజెపి అభ్యర్థి పోటీలో ఉన్నా... ప్రజల్లో మాత్రం లేనట్టే అన్నారు. ఓ యూటుబ్ ఛానల్ ముసుగులో బ్లాక్ మెయిల్ రాజకీయాలకు పాల్పడ్డ మల్లన్న బాగోతం ఒక్కోక్కటిగా బయటికి వస్తున్నాయని చెప్పారు. ఆయన మీద ఉన్న కేసుల్లో అత్యధికంగా మహిళలు పెట్టినవే అని అన్నారు. వాటిని ఏదో ఉద్యమాల కేసులని చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉందున్నారు. ఈ ఎన్నికల్లో ఆయనకు డిపాజిట్ దక్కడం కష్టమని చెప్పారు. మాయ మాటలు చెప్పి అధికారంలో వచ్చిన బిజెపి, కాంగ్రెస్ పార్టీలు యువతను మోసం చేశాయని చెప్పారు. మేధావులు, ఉద్యోగులు, నిరుద్యోగులు, యువత తమ విలువైన ఓటును బిఆర్‌ఎస్ అభ్యర్థి ఏనుగు రాకేష్ రెడ్డికి వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్, మున్సిపల్ చైర్ పర్సన్ పేరుమళ్ళ అన్నపూర్ణ, మాజీ జిల్లా గ్రంథాలయ కమిటీ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, ఇస్లావత్ రామచంద్రు నాయక్ తదితరులు ఉన్నారు.



## శిక్షణకురాని 13 మంది ఓపిఓలు సస్పెండ్



**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్:** నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక శిక్షణ తరగతులకు హాజరుకాని 13 ఓపిఓలను సస్పెండ్ చేసినట్లు జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావ్ బుధవారం తెలిపారు. ఎన్నికల శిక్షణ తరగతుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ప్రజా ప్రతినిధ్య చట్టం 1951 ప్రకారం సస్పెండ్ చేసినట్లు పేర్కొన్నారు.

## తీన్మార్ మల్లన్నను గెలిపించాలి

**ప్రజాపక్షం/తిరుమలగిరి:** నల్లగొండ, ఖమ్మ ం, వరంగల్ పట్టభద్రుల ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలనితిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు వై నరేష్, ఎన్‌ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు కందుకూరి అంబేద్కర్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ జమ్మిలాల్ నాయక్ మాట్లాడుతూ ఈనెల 27న జరిగే ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్నను గెలిపించాలన్నారు. పట్టభద్రుల సమస్యలపై సమగ్ర అవగాహన కలిగిన మల్లన్నను చట్టసభకు పంపాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మున్సిపల్ అధ్యక్షులు పేరాల వీరేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు రాపాక సోమేష్, బాణోతు కృష్ణ నాయక్, దిలీప్, వంశీ, రాములు నాయక్, సోమన్న నాయక్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రేమేందర్‌రెడ్డిని గెలిపించాలి

### బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వర్‌రావు

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** నల్లగొండ, వరంగల్, ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డిని గెలిపించాలని పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వర్ రావు కోరారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రేమేందర్ రెడ్డితో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో బిఆర్‌ఎస్ అభ్యర్థిగా విజయం సాధించిన పల్లా రాజేశ్వర్ రెడ్డి ఏలాంటి కారణం లేకుండా రాజీనామా చేయడంతోనే ఉప ఎన్నిక ఏర్పడినట్లు చెప్పారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులు ఇప్పటికే పలు పార్టీలు మారారని వారితో ఏలాంటి ఉపయోగం లేదన్నారు. ఈ ఎన్నికల్లో నలబై ఏళ్ళ నుండి బిజెపి పార్టీలోనే కొనసాగుతున్న ప్రేమేందర్ రెడ్డిని గెలిపించాలన్నారు. యువత, నిరుద్యోగులు, పట్టభద్రులు ఎదుర్కొంటున్న సమస్యలపై శాసన మండలిలో ప్రశ్నించే అవకాశం కల్పించాలన్నారు. బిజెపి జిల్లా అధ్యక్షులు బొబ్బ భాగ్యారెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ కర్నాటి కిషన్, మైనారిటి నాయకులు హబీద్, రంగినేని లక్ష్మ ణ్‌రావు, మల్లెబోయిన అంజి యాదవ్, అర్రూరి శివ తదితరులు పాల్గొన్నారు.



## ఉత్తమ్‌కుమార్‌రెడ్డిపై ఆరోపణలు ఖండిస్తున్నాం

**ప్రజాపక్షం/కోదాడ:** రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డిపై బిజెపి ఎమ్మెల్యే, శాసనసభ పక్షనేత మహేశ్వర్‌రెడ్డి చేసిన ఆరోపణలను ఖండిస్తున్నట్లు కాంగ్రెస్ నాయకులు అన్నారు. బుధవారం పట్టణంలోని కాంగ్రెస్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.నిస్వార్థంగా, నీతి, నిజాయితీతో సేవచేస్తున్న ఉత్తమ్ కుమార్‌రెడ్డిపై రాజకీయ లబ్ధి కోసం బిజెపి ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి ఆరోపణలు చేస్తున్నారన్నారు. సైన్యంలో సైనికుడిగా పనిచేసి ప్రజా సేవ కోసం రాజకీయాలకు వచ్చి ఆరుసార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి ఎంపిగా, రెండుసార్లు మంత్రిగా నిస్వార్థంగా పనిచేస్తూ మచ్చలేని నాయకుడిగా మంత్రి ఉత్తమ్‌కు పేరు ఉందన్నారు.ప్రజల్లో కాంగ్రెస్‌కు పెరుగుతున్న ఆదరణను చూసి ఓర్వలేక ఆరోపణలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతో నిందలు వేస్తున్నారని విమర్శించారు.ఆరోపణలను వెనక్కి తీసుకుని బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు, చింతకుంట్ల లక్ష్మీ నారాయణరెడ్డి, మాజీ డిసిసిబి అధ్యక్షులు ముత్తవరపు పాండురంగారావు,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు వంగవీటి రామారావు,మున్సిపల్ వైస్ చైర్మన్ కుందుల కోటేశ్వరరావు, కౌన్సిలర్ గంధం యాదగిరి, శివయ్య, ధావల్ పాల్గొన్నారు.



## రాకేష్‌రెడ్డిని ఎమ్మెల్సీగా గెలిపించాలి

**ప్రజాపక్షం/నూతనకల్:** నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగు రాకేష్ రెడ్డిని గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే గాదరికిషోర్‌కుమార్‌కోరారు.బుధవారం మండల కేంద్రంలోముఖ్యకాకార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రాకేష్‌రెడ్డి గెలుపు కోసం మండల నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలన్నారు. పట్టభద్రుల ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరిని కలిసి బిఆర్‌ఎస్ అభ్యర్థికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసేలా అవగాహన కల్పించాలన్నారు. అనంతరం ఎమ్మెల్సీ ఉప ఎన్నికల పరిశీలకులు గోలి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పది సంవత్సరాల బిఆర్‌ఎస్ ప్రభుత్వ నిజానికి, ఐదు నెలల కాంగ్రెస్ ప్రభుత్వ అబద్దానికి మధ్య జరుగుతున్న ఎమ్మె ల్సీ ఉప ఎన్నికల్లో రాకేష్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. మండల పార్టీ అధ్యక్షులు మున్న మల్లయ్య యాదవ్, జక్కి పరమేష్‌గౌడ్, సురేందర్ నాయక్, సాయన్న, తిరుమలరావు, మహేశ్వరంమల్లికార్జున్,బత్తుల విద్యాసాగర్‌పాల్గొన్నారు.



## తీన్మార్ మల్లన్న గెలుపుకు విశ్రాంతి ఉద్యోగులు మద్దతు ఇవ్వాలి

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్ :** ఉమ్మడి నల్లగొండ, ఖమ్మం,వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరుపు నుండి పోటీ చేస్తున్న తీన్మార్ మల్లన్నకు మద్దతు ఇవ్వాలని ఎంపిపి గూడెపు శ్రీనివాస్,మండల పార్టీ అధ్యక్షుడు చక్కర వీరారెడ్డిలు విశ్రాంతి ఉద్యోగులను కోరారు.బుధవారం పట్టణంలోని విశ్రాంతి ఉద్యోగుల సంఘం భవనంలో రిటైర్డ్ ఉద్యోగులతో కలసి వారు సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రిటైర్డ్ ఉద్యోగులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్నకు తమ మద్దతు ఉంటుందని తెలిపారు.కార్యక్రమంలో జగదీశ్వర్‌రావు, పర్వతపు వెంకటేశ్వర్లు,చిన్న సోమయ్య,దేవదానం,లక్ష్మ య్య, అంకతి అప్పయ్య, ఎం.ఎస్.ఎన్ రాజు పాల్గొన్నారు.

## సేవలందించడం ద్వారానే తగిన గుర్తింపు

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్‌రూరల్ :** పట్టణంలోని ఎన్నెస్పీ క్యాంపు పాఠశాలలో చదివి వివిధ ప్రాంతాలలో సిఐలుగా విధులు నిర్వర్తిస్తున్న బొల్లెద్దు సురేష్ బాబు, ధరావత్ నాగార్జున,నకిరేకంటి కర్ణకుమార్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని తమ చిన్ననాటి బాల్యమిత్రులు ఆకాంక్షించారు.బుధవారం పట్టణంలో చిన్ననాటి బాల్యమిత్రులు సిఐ సురేష్‌బాబును శాలువాతో సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగ బాధ్యతలు నిర్వరిస్తున్న వారు ప్రజలకు మంచి సేవలందించడం ద్వారా తగిన గుర్తింపు లభిస్తుందన్నారు.కార్యక్రమంలో గాజనబోయిన సైదులుయాదవ్,సైదిరెడ్డి,నాగేశ్వర రావు,సత్యనారాయణ,బోస్,నరసింహారావు,సందీప్,వెంకన్న,వెంకటేశ్వర్లు,కిషోర్ పాల్గొన్నారు.

## నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ

**ప్రజాపక్షం/మునగాల :** ఇండ్లులేని నిరుపేదలు, వృద్ధులు, వికలాంగుల వారికి ఏనుగుల గ్రూప్ ఆఫ్ కంపెనీ ద్వారా ఆర్‌జివి మార్కెటింగ్ కంపెనీ సహకారంతో ప్రజలకు సేవ చేయుటకు సిద్ధంగా కార్యక్రమ ఫౌండర్, ఇంజనీర్ ఏనుగుల శంకర్‌రావు అన్నారు. బుధవారం మండల పరిధిలోని బరాఖత్‌గూడెం గ్రామ పంచాయతీ ఆవరణలో గ్రామంలో ఇండ్లులేని, అర్ధాకలితో అలమటించే వారిని గుర్తించి సుమారు 20 కుటుంబాలకు రెండువేల రూపాయల విలువగల నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని నిరుపేదలను గుర్తించి వారికి సేవ చేయడమే లక్ష్యంగా ఏనుగుల గ్రూప్ ఆఫ్ కంపెనీ పనిచేస్తుందని అన్నారు. గ్రామాల్లో పూట గడవటమే కష్టంగా ఉన్న వారిని గుర్తించి వారికి నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జి.నాగేశ్వరరావు, రెడ్డిమళ్ల సైదులు, శ్రీనివాసరెడ్డి, చల్లా గురవయ్య, ప్రభాకర్‌రెడ్డి, శ్రీకాంత్, భార్గవ్, నవీన్‌గౌడ్, చిన శంకర్‌రావు, డి.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మండారి డేవిడ్‌కుమార్ వర్ధంతి

**ప్రజాపక్షం/తుంగతుర్తి(అర్వపల్లి):** మండారి ప్రభాకర్ కుమార్ విద్యార్థి దశ నుండే పిడిఎస్‌యులో చేరి విద్యార్థుల సమస్యలపై పోరాటం చేశారని జిల్లా మాజీ గ్రంథాలయ కమిటీ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. బుధవారం మండారి డేవిడ్ కుమార్ 5వ వర్ధంతి సందర్భంగా ఆయన స్థూపం వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో నెలకొన్న కుల వివక్షతకు వ్యతిరేకంగా ప్రభాకర్ కుమార్ అనేక పోరాటాలు నిర్వహించారని చెప్పారు. కుల, వర్గ జెమిలి పోరాట సిద్ధాంతకర్త మారోజు వీరన్న స్థాపించిన సిపియుఎస్ఐ పార్టీలో ఆయన కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. మారుజో వీరన్న, ప్రభాకర్ కలలుగన్న సమాజ స్థాపన కోసం బహుజనులు రాజ్యాధికారం కోసం ప్రతి ఒక్కరు కలిసి పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు కె పర్వతాలు, గాజుల శ్రీనివాస్, మాంద్ర మల్లయ్య యాదవ్, బత్తుల వెంకన్న, మందుల విజయ, కుంట్ల ధర్మార్జున్, జీడి ఉపేందర్, చామకూరి నరసయ్య, వెంకట్, వెంకట్, తిరుపతి, శంకర్, నాగేందర్, సోమరాజు, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరూ సంస్థ ఉన్నతికి పాటుపడాలి

## మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య గోపాల్‌రెడ్డి



**ప్రజాపక్షం/నార్కట్‌పల్లి :** మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఉప కులపతిగా అభివృద్ధి పదంలో నడిపి పదవి కాలాన్ని పూర్తి చేసుకున్న ఉపకులపతి ఆచార్య గోపాల్ రెడ్డికి సిబ్బంది కళాశాలల యాజమాన్యాలు ఘనంగా వీడ్కోలు కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఆర్ట్స్ కళాశాల సెమినార్ హాల్లో జరిగిన వీడ్కోలుసమావేశంలో సిబ్బంది కళాశాలల యాజమాన్యాలు ఆచార్య గోపాల్ రెడ్డితో ఉన్న అనుబంధాన్ని వారి సేవలను కొనియాడారు. అనంతరం గోపాల్‌రెడ్డి దంపతులకు ఘన సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపకులపతి ఆచార్య గోపాల్ రెడ్డి మాట్లాడుతూ నల్లగొండతో తన అనుభవాన్ని పంచుకున్నారు, పీజీ సెంటర్ అధ్యాపకుడిగా ప్రారంభించిన తన ప్రస్థానం అత్యున్నత అకాడమిక్ పదవైన ఉపకులపతి సైతం నల్లగొండతోనే ముడి పడటం యాదృచ్ఛికం అత్యంత అదృష్టంగా భావిస్తా అన్నారు. కర్మభూమి నల్లగొండ జిల్లా ఆదరణ ప్రేమాభిమానాలు ఎప్పటికీ గుర్తుండిపోతాయన్నారు. మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం అభివృద్ధికి అన్ని సానుకూలతలు ఉన్నట్లు, సిబ్బంది కొరత అధిగమించి కొత్త కోర్సులను ఏర్పాటు చేయడం ద్వారా రాష్ట్రంలోనే ఉన్నత విద్యలో అగ్రగామిగా నిలవచ్చునన్నారు. త న ప్రస్థానంలో జరిగిన నాక్ ర్యాంకు అక్రేడేషన్ , నూతన భవనాల ప్రారంభం, స్నాతకోత్సవం, అధ్యాపకుల కెరీర్ అడ్వాన్స్మెంట్ తదితర నిర్ణయాల్లో సిబ్బంది పాలకమండలి సభ్యుల చొరవ సహాయ సహకారాలు మరువలేని అన్నారు. రాబోవు రోజుల్లో ఉష మరియు రూస నిధులతో నూతన హాస్టల్స్ భవనాలు మరియు పరిపాలన భవనాలకు సైతం అనుమతులు పొందినట్లు తెలిపారు. వ్యవస్థ కల్పించిన అవకాశాన్ని వినియోగించుకుని ప్రతి ఒక్కరూ శ్రద్ధాశక్తులతో సంస్థ ఉన్నతికి తోడ్పడాలని సూచించారు. విద్యార్థులతో స్నేహపూర్వక అనుబంధం ఎన్నో గుణాత్మకమైన మార్పులకు బాట వేస్తుందన్నారు. ఈ సందర్భంగా ఈ మూడేళ్ల పదవి కాలంలో తనకు సహకరించిన సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఓ ఎస్ డి ఆచార్య కొప్పుల అంజిరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య అలువాల రవి, ఎంవి గోన రెడ్డి, కృష్ణారెడ్డి, కంట్రోలర్ డా జి ఉపేందర్ రెడ్డి, దోమల రమేష్, ప్రేమ్ సాగర్ మద్దిలేటి, అరుణప్రియ, సుధారాణి, మిరియాల రమేష్, డా వై ప్రశాంతి, ఆకుల రవి, సూర్యానారాయణ రెడ్డి, రేఖ, అన్నపూర్ణ, తదితర అధ్యాపకులు, విద్యార్థులు, నేషనల్ ఎలక్షన్ వాచ్ ప్రెసిడెంట్ డా బొమ్మరబోయిన కేశవులు పాల్గొన్నారు.

# ఎలక్ట్రిసిటి ఎంప్లాయిస్ ఘనంగా మేడే ఉత్సవాలు



**ప్రజాపక్షం/ రామన్నపేట :** రాష్ట్ర ఎలక్ట్రిసిటి ఎంప్లాయిస్ 1104 యూనియన్ ఆధ్వర్యంలో వేడే ఉత్సవాలను రామన్నపేటలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షుడు యాదగిరి, కార్యదర్శి అమర్నాధ్‌లు మాట్లాడుతూ ఉద్యోగుల, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం 1104 యూనియన్ నిరంతరం కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో అల్లె రమేష్, సోమేశ్వర్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, అశోక్, యాదయ్య, తిరుమలయ్య, శ్రీధర్, రమేష్‌రెడ్డి, షకీల్‌బేగ్, మల్లయ్య, వేణు, రాములు, జాకీర్ హుస్సేన్, మదార్, కృష్ణ, శ్రీను, ప్రభాకర్, సురేష్, మహేష్, నరసింహా, సైదులు, గోపాల్, రవీందర్, సత్యనారాయణ, స్వామి, వెంకన్న, హరిబాబు, యాదయ్య, దేవేందర్, కృష్ణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సుధాకర్ పివిసి ఆధ్వర్యంలో ఆర్ఓ ప్లాంట్



**ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్:** ప్రయాణికుల దాహార్తి తీర్చడంలో ఎంతో ఆనందం ఉంటుందని సుధాకర్ పివిసి ఎండి మీలా మహాదేవ్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కొత్తబస్టాండ్, హైటె క్ బస్టాల్లో ప్రయాణికులకు తాగునీరు అందించేందుకు సుధాకర్ పివిసి ప్రోడక్షన్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రెండు ఆర్ఓ వాటర్ ప్లాంట్లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ సురేందర్, అసిస్టెంట్ మేనేజర్ ట్రాఫిక్ సైదులు,సిబ్బంది తదితరులు ఉన్నారు.

# పట్టభద్రుల తరపున ప్రశ్నించే గొంతుకనవుతా



వాలీబాల్ ఆడుతున్న ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రేమేందర్‌రెడ్డి

**ప్రజాపక్షం/కోదాడః** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే పట్టభద్రుల తరపున ప్రశ్నించే గొంతుకనవుతానని బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని బైపాస్ గ్రౌండ్, బాలుర ఉన్నత పాఠశాలలో మార్నింగ్ వాకర్స్, ప్లేయర్స్‌తో కలసి తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసినట్లయితే మీ పక్షాన పోరాడుతానని ప్రేమేందర్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్, బిఆర్ఎస్‌లను నమ్మే పరిస్థితి లేదన్నారు.ఒక వైపు కాంగ్రెస్ అభ్యర్థి పరిస్థితి అందరికి తెలిసినదే, రెండవ వ్యక్తి బిఆర్ఎస్ అభ్యర్థి తను ఎవరికి పరిచయం లేని వ్యక్తి అలాంటి వారికి ఓటేస్తే మీ పక్షాన పోరాడరన్నారు. నన్ను గెలిపించినట్లయితే నిరంతరం పోరాటం చేస్తానని తెలిపారు. బిజెపి జిల్లా అధ్యక్షుడు బొబ్బ భాగ్యారెడ్డి, రాష్ట్ర నాయకులు అంజియాదవ్, అక్కిరాజు యశ్వంత్, బొలిశెట్టి కృష్ణయ్య, నూనె సులోచన,వంగవీటి శ్రీనివాసరావు, సాతులూరి హనుమంతరావు, ఓరుగంటి కిట్టు,కవిత తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రేమేందర్‌రెడ్డిని గెలిపించాలి



**ప్రజాపక్షం/ రామన్నపేట:** బీజేపీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని మండల కేంద్రంలో బీజేపీ ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్‌చార్జి బాబురావు, బీజేపీ ఎస్సీ మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నకిరేకంటి మొగులయ్య నాయకులు, కార్యకర్తలతో కలిసి పట్టణ కేంద్రంలో పట్టభద్రులను కలిసి ఓట్లు వేయాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నిరుద్యోగుల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది కంపాటి యాదగిరి, బీజేపీ నాయకులు వెంకన్న, వనం అంజయ్య, బండ మధుకర్‌రెడ్డి, పల్లపు దుర్గయ్య, గురుకు సైదులు, శంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు బకాయి విడుదల చేయాలి

**ప్రజాపక్షం / మిర్యాలగూడ :** పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు రూ.7,500 కోట్లను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని సచివాలయంలో ఆర్థిక శాఖ పేచిలో వినతిపత్రం అందచేసినట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా సుమారు లక్షల మంది విద్యార్థులు ఫీజు రియంబర్స్‌మెంట్ బకాయిల కోసం ఎదురు చూస్తున్నారని అన్నారు. ప్రైవేట్ విద్యా సంస్థలు మాత్రం పూర్తి ఫీజు చెల్లిస్తేనే విద్యార్థులకు ఒరిజినల్ సర్టిఫికెట్లు అందచేస్తామని చెప్పడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకోని ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలన్నారు.

# రేవంత్‌ది మాటలగారడి ప్రభుత్వం

## బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ



**ప్రజాపక్షం/నల్లగొండ :** రాష్ట్ర పరిపాలనపై అవగాహన లేక రేవంత్‌రెడ్డి పాలన గాడి తప్పిందని ఆయన చెప్పేవన్ని మాటల గారడీలేనని బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ విమర్శించారు. బిజెపి కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఎలాంటి నోటిఫికేషన్ లేకుండా 30వేల ఉద్యోగాలు ఇచ్చామంటూ ప్రచారం చేసుకోవడం సిగ్గు చేటన్నారు. రాష్ట్ర పాలన గాడిలో పెట్టడం చేతకాక రేవంత్‌రెడ్డి పూటకో మాట మాట్లాడుతున్నాడని, ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేయడంలో పూర్తిగా వైఫల్యం చెందారన్నారు. రైతులు పండించిన పంటకు 5వందల రూపాయలు బోనస్ ఇస్తామని ప్రకటించి రైతుల ఓట్లతో గెలిచిన రేవంత్ ప్రభుత్వం సన్న ధాన్యానికే 5 వందల బోనస్ ఇస్తామని ప్రకటించి రైతులను మోసం చేశారన్నారు. నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికల్లో నిరంతరం నిరుద్యోగుల కోసం పోరాడుతున్న బిజెపి అభ్యర్థి ప్రేమేందర్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఇప్పటికే నిరుద్యోగ భృతి ఇస్తామని ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఎలాంటి హామీ ఇవ్వకుండా నిరుద్యోగులను మోసం చేసే ప్రయత్నం చేస్తుందన్నారు. విద్యావంతులంతా ఆలోచించి ప్రజల కోసం పోరాడే వారిని గెలిపించుకోవాలన్నారు. సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్‌రెడ్డి, పెద్దపల్లి ఎంపి వెంకటేష్ నేత, నాయకులు గోలి మదుసూధన్‌రెడ్డి, శానంపూడి సైదిరెడ్డి, మాదగోని శ్రీనివాస్ గౌడ్, కళ్యాణ్ నాయక్, వీరెల్లి చంద్రశేఖర్, కన్మంతరెడ్డి శ్రీదేవి, కంకణాల నివేదిత రెడ్డి, పిల్లి రామరాజు, పోతెపాక సాంబయ్య, లింగస్వామి, గడ్డం మహేష్, రావెల్లి కాశమ్మ, సరిత తదితరులున్నారు.

# దొంగతనం కేసులో నిందితురాలు పట్టివేత

**ప్రజాపక్షం/కోదాడః** పట్టణంలోని బస్టాండ్‌లో గత నెల 18న మునగాల మండలం తిమ్మారెడ్డిగూడెం గ్రామానికి చెందిన మహిళ నుండి రూ.2లక్షల విలువైన బంగారు ఆభరణాలు, నగదు దొంగతనం కేసులో నిందిరాలిని బుధవారం పట్టణ పోలీసులు పట్టుకున్నారు. పట్టణంలోని గోల్డ్‌షాపు బజార్‌లో మహిళ అనుమానస్పదంగా తిరుగుతుండగా ఎస్ఐ రంజిత్‌రెడ్డి తమ సిబ్బందితో అదుపులోకి తీసుకుని విచారించారు.తన పేరు కర్రెద్దుల లలిత భర్త రవి అని నెల్లూరు జిల్లా కావలి మండలం బుడంగుంట అని తెలిపింది. తాను బస్‌స్టేషన్ నందు దొంగలించిన బంగారు ఆభరణాలు ఒక చంద్రహారం,రెండు జతల చెవిదిద్దులు, ఒక ముక్కుపుడక, ఒక బంగారు ఉంగరం( సుమారు 6 తులాలు) రూ.30వేల నగదు ఆమె వద్ద నుండి స్వాధీనం చేసుకున్నారు. నిందితురాలైన ఇట్టి మహిళపై రెండు తెలుగు రాష్ట్రాల్లో సుమారు 50కు పైగా కేసులు పెండింగ్‌లో ఉన్నాయి.అదే విధంగా ఆమె పలుమార్లు జైలుశిక్ష అనుభవించిందని ఎస్ఐ రంజిత్‌రెడ్డి తెలిపారు. నిందితురాలి అరెస్టులో కీలకంగా వ్యవహరించిన పట్టణ రంజిత్‌రెడ్డి, సిబ్బంది సతీష్, యల్లారెడ్డి పట్టణ సిఐ రాము, తదితరులను ఆయన అభినందించారు.